నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 16 మే 2024 8 పేజీలు

GST
GOODS AND SERVICES TAX
One Nation One Tax

# అక్రమ ధనార్జనకు అడ్డాగా వర్తక వాణిజ్య వ్యాపారాలు



- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వ్యాపార సంస్థలు
- జీఎస్టీ పేరుతో వినియోగదారుడి నుండి అధిక వసూళ్లు
- ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా ధనార్జన
- ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి నాణ్యత ప్రమాణాలు పాటించని వర్తకులు
- కన్నెత్తి చూడని కమర్షియల్ టాక్స్ అధికారులు

2 లో..

సూర్య,రాయికల్

అక్రమ ధనార్జనకు కాదేది అనార్హం అన్న చందంగా, తినేది పరాయి,వచ్చేది నాకు రూపాయి నాణ్యత మాట దేవుడెరుగు,నా గల్లా నిండితే చాలు అన్నా చందంగా మారింది రాయికల్ లో వర్తక వాణిజ్య వ్యాపారాలు. నిత్యవసర సరుకులు నిత్యం కొనుగోలు చేస్తారు అని నెపంతో నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ,తినే పప్పు, ఉప్పుల నుండి మొదలుకొని అగ్గిపుల్ల,సబ్బు బిళ్ళ,వివిధ రకాల పిండి పదార్థాలు, తినుబండారాలు, నూనెలు, చక్కెరలు, ఇలా ప్రతి వస్తువులో కల్తీ,అంతే కాకుండా తీసుకునే ప్రతి వస్తువుకు జీఎస్టీ పేరుతో అధిక ధరలు వసూలు చేస్తూ వ్యాపారులు అందిన కాడికి దోచుకుంటున్నారు

## మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్...

- చొప్పదండిలో ఘటన
- సోషల్ మీడియాలో బాలిక పరిచయం..
- సన్నిహితంగా ఉన్న ఫోటోలు చూపిస్తూ బ్లాక్ మెయిల్
- ఏడాదిన్నరగా యువకుడు, అతని స్నేహితులు అత్యాచారం
- కేసు నమోదు...దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2 లో..

సూర్య చొప్పదండి



## ఘోర రోడ్డు ప్రమాదం
## తాడికల్‌లో జనాల పైకి దూసుకెళ్లిన ట్యాంకర్..

2 లో..

- అక్కడికక్కడే యువకుడు మృతి - 8 మందికి తీవ్ర గాయాలు..

సూర్య శంకరపట్నం







## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తాం..

- రైతులకు నష్టం జరిగితే సహించేది లేదు..
- డీలర్లు నిబంధనలు పాటించాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- విత్తనాలు, ఎరువుల డీలర్లకు అవగాహన కార్యక్రమం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు, నిషేధిత పురుగుమందులు అమ్మితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో టీటీడీ కళ్యాణ మండపంలో జిల్లాలోని విత్తనాలు, ఎరువుల డీలర్లకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధించిన (మిగతా 2లో)



## ఆహ్లాదకరంగా, అందంగా తీర్చిదిద్దాలి



- జూన్ 15 వ తేదీ లోగా గుడి చెరువు పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- వేములవాడ గుడి అభివృద్ధి, పార్క్ పనులు పరిశీలన

2 లో..

సూర్య వేములవాడ

# అక్రమ ధనార్జనకు అడ్డగా వర్తక వాణిజ్య వ్యాపారాలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణం మున్సిపల్ గా ఏర్పడి దిన దినము వ్యాపార వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అతిపెద్ద మండలం గా పేరంది జగిత్యాల జిల్లాగా ఏర్పడిన తర్వాత మున్సిపల్ పట్టణముగా ఏర్పడడం నిత్యం ప్రజల రద్దీ పెరిగిపోవడంతో రాయికల్ పట్టణం వ్యాపార వాణిజ్యానికి మూలస్తంభంగా నిలుస్తున్నది. అంతేకాకుండా రాయికల్ పట్టణం,ఇరు జిల్లాలను అదిలాబాద్,జగిత్యాలను కలిపే కూడలిగా ఉండడంతో ఆటో ఖానాపూర్ కడెం మండలాల నుండి ఇటు రాయికల్ మండలం తో పాటు మేడిపల్లి కోరుట్ల మల్లాపూర్ మండలాల నుండి నిత్యం ప్రజలు వందల సంఖ్యలో వచ్చి తమకు కావలసిన నిత్యవసర వస్తువులను వ్యాపార సంస్థల నుంచి క్రయవిక్రయాలు జరుపుతున్నారు ఇదే అదనుగా భావించి మండలంలోని వర్తక వాణిజ్య సంస్థలు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఒకపక్క వినియోదారులను మోసం చేస్తూ,మరోపక్క ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.అధికారుల పర్యవేక్షణ,నిఘా కొరవడంతో వర్తక వ్యాపారులు ఇష్టారాజ్యంగా క్రయవిక్రయాలు జరుపుతున్నారు.

**ఇరు జిల్లాలకు వారధి..అక్రమ వ్యాపారానికి కూడలి.**

ఆదిలాబాద్,జగిత్యాల జిల్లాలకు వారధిగా రాయికల్ పట్టణం ఉండడం, అక్రమ వ్యాపారానికి కూడలిగా మారడంతో,వర్తక వ్యాపారులు ఇదే అదనుగా భావించి,అనుమతులేని వస్తువులను, పదార్థాలను తీసుకువచ్చి,అమాయక ప్రజలకు అంటగడుతూ అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇతర జిల్లాల,రాష్ట్రాల నుండి సైతం అనుమతులు లేని వివిధ రకాల వస్తువులను తీసుకువచ్చి, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, పదార్థాలను కల్తీమయం చేసి పల్లె ప్రజలకు అంటగడుతున్నారు.కాలం చెల్లిన వస్తువులను సైతం విక్రయిస్తూ,పల్లె ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అక్రమ ధనార్జన ధ్యేయంగా క్రయవిక్రయాలు జరుపుతున్నారు. రోడ్డు రవాణా అభివృద్ధి చెందడంతో రాయికల్ పరిసర గ్రామాల నుండి,అలాగే మల్లాపూర్,మేడిపల్లి, ఖానాపూర్,కడెం మండలాల నుండి నిత్యం ప్రజలు అధిక సంఖ్యలో నిత్యవసర వస్తువుల కోసం రావడంతో వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వుల ఆరుకాయలుగా నడిపిస్తున్నారు.

**జీఎస్టీ పేరుతో వసూలు..**

**పన్నులు కట్టక ప్రభుత్వ ఆదాయానికి గండి**

వినియోగదారుడి నుండి ప్రతి వస్తువుపై జీఎస్టీ పేరుతో,అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న వ్యాపారస్తులు,ప్రభుత్వానికి పన్నులు మాత్రం కట్టకుండా లక్షల్లో గండి కొడుతు న్నారు.ఏ చిన్న వస్తువు కొన్న జివిస్టి పేరుతో పైసా పైసా వసూలు చేస్తున్న వ్యాపార స్తులు,పన్నులు మాత్రం కట్టకుండా అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో ప్రభుత్వానికి వ్యాట్ రూపంలో పన్నులు కట్టే వ్యాపారస్తులు,ప్రస్తుతం జీఎస్టీ అమల్లో ఉండడంతో నకిలీ బిల్లులు సృష్టిస్తూ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

**కన్నెత్తి చూడని కమర్షియల్ టాక్స్ అధికారులు.**

రాయికల్ పట్టణంలో పెద్ద మొత్తంలో అక్రమ వ్యాపారం కొనసాగుతున్న సంబంధిత కమర్షియల్ ట్యాక్స్ అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదు. సంబంధిత కమర్షియల్ ట్యాక్స్ అధికారులు సంబంధిత అధికారులు వ్యాపార సంస్థలు చేపడుతున్న వ్యాపారాల్లో కార్యక్రమంలో భాగంగా వే బిల్లుల జారి,వాహనాల తనిఖీలు, క్రయవిక్రయాలపై పర్యవేక్షణ,బోగస్ సంస్థలను నివారించడం వంటి చర్యలు చేపట్టాల్సిన అధి కారులు పర్యవేక్షణ లోపించడంతో రాయికల్ లో అక్రమ వ్యాపారం దర్జాగా కొనసాగుతుంది. నామమాత్రంగా ఏడాదికోసారి తనిఖీలు నిర్వహిస్తూ,వ్యాపార సంఘాల నుండి మామూళ్లు తీసుకుంటూ,అక్రమ వ్యాపారానికి అధికారులు సైతం ఆజ్యం పోస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వర్తకులు నిత్యావసర వస్తువులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అంతా కల్తీ మయం చేస్తున్నారని,దీంతో అనారోగ్యాల పాలవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధి కారులు స్పందించి రాయికల్ పట్టణ లో తనిఖీలు నిర్వహిస్తే కల్తీ మయమైన వస్తువులతోపాటు,పన్నులు కట్టకుండా ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి కొడుతున్న బాగోతం బయటపడనుందని వినియోగదారుల సంఘం నాయకులు పేర్కొంటున్నారు.

# ఆహ్లాదకరంగా,అందంగా తీర్చిదిద్దాలి

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి స్వామి గుడి చెరువు అభివృద్ధి పనులు ఆహ్లాదకరంగా,అందంగా తీర్చిదిద్దాలని అధికారులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గుడి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ అధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను కలెక్టర్ అనురాగ్ జయంతి,అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్,ఇతర నిర్మాణ పనులను మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఆధునిక టెక్నాలజీ వినియోగించి పనులు సంప్రదాయ బద్ధంగా, ఆధ్యాత్మికత ఉట్టి పడేలా ఉండాలని సూచించారు. పిల్లల ఆట స్థలాలు మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఆడుకునే పరికరాలు ఏర్పాటు చేయాలని, రంగులు వేయించాలని ఆదేశించారు. వాకింగ్ ఏరియా,ఓపెన్ జిమ్ తదితర పనులన్నీ జూన్ 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మికుల సంఖ్యను పెంచి,పనులు త్వరితగతిన చేపట్టాలని పేర్కొన్నారు.నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు.సూర్య నమస్కార్ వద్ద మొక్కలు,గ్రీనరీ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం



సమీపంలో వేములవాడ మున్సిపల్ అధ్వర్యంలో నిర్మిస్తున్న పార్క్ ను కలెక్టర్ పరిశీలించి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట టూరిజం సీఈ వెంకటరమణ,డీఈ విద్యాసాగర్,జేఈ జీవన్ రెడ్డి, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి దందాను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుంది..!

## -కమాన్ పూర్ బీఆర్ఎస్ నాయకుల ఆరోపణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

మట్టి దందాను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందని బీ. ఆర్. ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీ. ఆర్. ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇసుక, మట్టి దందాను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేస్తున్న పని ఏమిటీ అని ప్రశ్నించారు. దొంగే దొంగ అని అన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వైనాల రాజు ఇప్పుడు తాను చేస్తున్న మట్టి మాఫియా పై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించకుండా ఎన్నికల సమయంలో తీర్మానం ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జూలపల్లి పెద్ద చెరువులో నుండి ఇటుక బట్టీలకు మట్టిని అమ్ముకుంటు న్నారని ఆరోపించారు. ఈ మట్టి మాఫియా వ్యవహారంలో ఎవరికెంత వాటా ఉందో.. ఎవరికీ ఎంత ముట్ట చెబుతున్నారో బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి, మంథని ఎమ్మెల్యే ప్రోత్సాహం, అండ దండలతోనే నిబంధనలకు విరుద్ధంగా పగలు, రాత్రి తేడా లేకుండా మట్టి దందా కొనసాగి స్తున్నారని ఆరోపించారు.సంబంధిత శాఖ అధి కారులు మట్టి తరలింపు జరుగుతున్న కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి చెరువును పరిశీలించి వాస్తవిక పరిస్థితి ఏమిటో తెలుసు కొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలల కాలం కూడ గడవక ముందే దోపిడీ రాజ్యాన్ని..



మాఫియా రాజ్యాన్ని, నియంతృత్వ, నియంత పాలనకు మంథని నియోజకవర్గంలో శ్రీకారం చుట్టారని, ఇక కాంగ్రెస్ పాలనలో నిరాటం కంగా అక్రమాల పాలన కొనసాగుతూనే ఉంటు ందని, ప్రజలు ఆలోచించాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాజీ జడ్పిటిసి మేకల సంప త్ యాదవ్, మాజీ ఏ. ఎం. సి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, బీ. ఆర్. ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, బీ. ఆర్. ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, తోట వీరయ్య, సుధాకర్, రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

పురుగుమందులు అమ్మవద్దని సూచించారు. ఒకవేళ అమ్మితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా డీలర్లు నడుచుకోవాలని పేర్కొన్నారు. రైతులకు నష్టం కలిగిస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. మార్కెట్లోకి నకిలీ విత్తనాలు, పురుగుమందులు రాకుండా వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏదైనా సమాచారం తెలిస్తే అధికారులకు తెలుపాలని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం నిషేధించిన బీటీ- 3 పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో నూ విక్రయించవద్దని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో 15 రోజులకు ఒకసారి తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. డీలర్లు ఎప్పటికప్పుడు రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, పీఓఎస్ మిషన్ల ద్వారానే ఎరువుల అమ్మకాలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రౌండ్ స్టాక్ ఎరువుల నిల్వలు, పీఓఎస్ మిషిన్ లోని నిల్వలతో సమానంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఉండాలని, తరచూ విత్తనాలు, ఎరువుల షాపుల్లో తనిఖీలు చేస్తూ ఆడిట్ నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులు కష్టపడి వ్యవసాయం చేస్తుంటారని, వారిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదని తెలిపారు. డీలర్లు లైసెన్సులను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలని, షాపుల్లో కనిపించేలా వాటిని పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించకుండా విక్రయాలు సాగించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రామానుజ చార్య, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ దివ్యభారతి, ఏడీఏలు రణధీర్, సునీత, అంజలి, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రతినిధి గౌరిశెట్టి మహేందర్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్...

**సూర్య చొప్పదండి**

సోషల్ మీడియాలో ఒక బాలికతో పరిచయం పెంచుకొని, ప్రేమిస్తున్నానని చెప్పి ట్రాప్ చేసి...ఆపై ఆపై బ్లాక్మెయిల్ చేసి అత్యాచారం చేసిన యువకుని ఘటన చొప్పదండి లో చోటుచేసుకుంది.బాధితురాలి బంధువుల కథనం ప్రకారం.. ఏడవవార్డు పరిధిలో ఉండే బాలికను చొప్పదండికి చెందిన ఓ యువకుడు ఇన్స్టాగ్రామ్ ట్రాప్ చేశాడు. ఆమెతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు చూపిస్తూ బ్లాక్ మెయిల్ చేసి, అత్యాచారం చేస్తూ వచ్చాడు. ఈ విషయాన్ని తన స్నేహితుల వద్ద కూడా చెప్పాడు.వారు కూడా బ్లాక్మెయిల్ చేసి అత్యాచారం చేస్తూ వచ్చారు. తండ్రి, సోదరుడు జీవనోపాధికి విదేశాలకు వెళ్లారు. దీంతో ఆ బాలిక ఎవరికీ చెప్పుకోలేకపోయింది. రెండు రోజుల కిందట బాలిక బంధువులకు అనుమానం వచ్చి నిలదీశారు. దీంతో ఆ యువకుల బ్లాక్మెయిల్ అంశం బయటకు వచ్చింది. బంధువులు బాలికను కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయానికి తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు నలుగురు యువకులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్టు తెలిసింది.. ఈ ఘటనలో నలుగురే ఉన్నారా.. ఇంకా ఎవరికైనా సంబంధం అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.మత్తు పదార్థాలకు అలవాటు పడ్డ యువకులు విచక్షణ కోల్పోయి అత్యాచారానికి పాల్పడ్డారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం తాడికల్ లో

# జనాల పైకి దూసుకెళ్లిన ట్యాంకర్..

**సూర్య శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా లోని ,శంకరపట్నం మండల పరిధిలోని, తాడికల్ గ్రామ జాతీయ ప్రధాన రహదారిపై బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసు కుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. వరంగల్ నుంచి కరీంనగర్ కు డీజిల్ లోడ్ తో వెళ్తున్న ట్యాంకర్ తాడికల్ ఐబి గెస్ట్ హౌస్ వద్ద నిత్యం రద్దీ ఉండే ప్రదేశానికి చేరుకోవడంతో డ్రైవర్ ఒక్కసారిగా డీజిల్ ట్యాంకర్ ను జనాలపైకి తీసుకెళ్లడంతో గ్రామానికి చెందిన పూదరి శ్రీనివాస్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరి కొంతమంది పైకి దూసుకెళ్లి జాతీయ రహదారిపై ట్యాంకర్ పల్టీ కొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించిందని, శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా సమాచారం తెలుసుకున్న కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి, బ్లూ కోర్టు పోలీసులు రామచంద్రం, ఘటన స్థలానికి చేరుకొని, క్రేన్ సహాయముతో పల్టీ పడిన ట్యాంకర్ ను తొలగించి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో ఘటన జరిగినట్లు గ్రామంలో చర్చ జరుగుతోంది.రోడ్డు ప్రమాదంలో తాడికల్ వాసి పూదరి శ్రీనివాస్ మృతి చెందడంతో తాడికల్ గ్రామంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యుల రోదనలతో విషాదం నెలకొంది. రోడ్డు ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలను కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి ని అడిగి తెలుసుకుని గాయపడిన క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# బత్తుల భూమయ్య సేవలు సమాజంలో చిరస్మరణీయం

## -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**

మండల విద్యాధికారిగా విధులు నిర్వర్తించిన బత్తుల భూమయ్య సేవలు సమాజంలో చిరస్మరణీయంగా నిలిచి ఉంటాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, హైకోర్టు రిటైర్డ్ జడ్జి మానవ హక్కుల సంఘం మాజీ చైర్మన్ గుండా చంద్రయ్య అన్నారు.ఈ మేరకు ఎండపల్లి ధర్మపురి బుగ్గారం వెలగటూర్ మండలాల విద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తూ ఎన్నికలలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారిగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన బత్తులభూమయ్య కుటుంబ సభ్యులు ఉపాధ్యాయ ఉద్యోగ ప్రజాస్వామ్య స్వచ్ఛంద దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగిగానే కాకుండా ఆయన సమాజంలో సామాజిక సేవారంగంలో అందించిన సేవలకు



వెలకట్టలేమని అన్నారు.విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవ క్రమశిక్షణ మరువలేనివని ఆయన సేవలను కొనియాడారు.జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం నుండి ఎన్నో అవార్డులను సంపాదించుకున్న బత్తులభూమయ్య సేవలు విద్యారంగంలో సేవారంగంలో అన్ని రంగాలలో చిరకాలం నిలిచి ఉంటాయని అన్నారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచారని లయన్స్ క్లబ్ జన విజ్ఞాన వేదిక దళిత సంఘాలు అంబేద్కర్ సంఘాలు పలు సంఘాలలో ఆయన అందించిన సేవలను పలువురు వ్యక్తులు కొనియాడుతూ బత్తుల భూమయ్య చిరస్మరణీయుడని కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఆల్ ఇండియా కన్ఫర్మేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ అసోసియేషన్ రాష్ట్ర కో కన్వీనర్ కట్టెకోళ్ల శ్రీనివాసరావు,కొత్తూరు మహేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వెన్న రాజమల్లయ్య,మాల సంఘం జిల్లా అధ్యక్షులు కాడ శంకర్, రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య,సదానందం,తాళ్ల వెంకన్న అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు లయన్స్ క్లబ్ సభ్యులు స్వచ్ఛంద సంఘాలు మా మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, ఎండపల్లి ధర్మపురి బుగ్గారం మండలాల తాసిల్దారులు ఎంపీడీవోలు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పడకల్ సర్పంచ్ విష్ణు కుమార్ కుటుంబ సభ్యులు బత్తుల భాగ్యలక్ష్మి బత్తులరాకేష్ బత్తుల అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉదయం విశ్వక్ సేన ఆరాధన, పుణ్యవచనం, రక్షా బంధనం, నవ కలుష స్థాపనం, మహా హెూమంతో ప్రారంభమై సాయంత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవం అధ్యంతం వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. రాములోరి కల్యాణానికి దాతలు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. కళ్యాణ వేడుకతో గ్రామమంతా రామనామస్మరణతో మారుమ్రోగింది. ప్రతీ ఏటా ఆలయ వార్షికోత్సవం నాడు సీతారాముల కళ్యాణం జరపడం అనందమని, ఈ వేడుక మనిషిలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కొదుమగుళ్ల శ్రీధరాచార్యులు, ఆలయ చైర్మన్ దుగ్గినాల రవీందర్, వైస్ చైర్మన్ తిరుపతిరావు, కోశాధికారి రాజు, ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్ రావు, రాజేశ్వర్ రావు, రవీందర్ రావు, సంపత్ రావు, మహేందర్, వెంగల్ రావు, రంజీత్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట ఐజెయు నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా జక్కే బాలరాజు

**సూర్య, ఇల్లందకుంట**



ఐజెయు ఇల్లందకుంట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా జక్కే బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐజెయు కరీంనగర్ జిల్లా కన్వినర్ నగునూరి శేఖర్ ఆదేశాల మేరకు బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధులుగా జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సిని శ్రీనివాస్, జమ్మికుంట ప్రధాన కార్యదర్శి దూలం అంజి, ఈసీ మెంబెర్స్ ఎండీ నసీరుద్దీన్, రావుల రాజేశం పర్యవేక్షణ లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జక్కే బాలరాజు గౌడ్ (సాక్షి ), ప్రధాన కార్యదర్శి ఇంగిలే ప్రభాకర్ (మనం ), అధ్యక్షుడిగా మడిపల్లి రమేష్ (ప్రజాపక్షం ), సంయుక్త కార్యదర్శి గా లకిడి అనిల్ ( ప్రజా దర్బార్), కోశాధికారి వడ్లూరి భాస్కర్ ( ఆంధ్రప్రభ ), ముఖ్య సలహదారుగా పైడిపల్లి భీమన్న (ఆంధ్రజ్యోతి), కార్యవర్గ సభ్యులు గా రావుల రాజేశం (మన తెలంగాణ), మూడెత్తుల శివ కుమార్ (సూర్య) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక పట్ల పలువురు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## కార్యకర్తలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కృతజ్ఞతలు

**సూర్య, హుజురాబాద్**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గత కొన్ని రోజులుగా టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నియోజకవర్గంలోని ఐదు మండలాల కార్యకర్తలు, నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేశారని, పార్టీ విజయం కోసం కృషి చేసిన వారందరి సేవలను పార్టీ మరిచిపోదని ఆయన అన్నారు.

## కరీంనగర్ సరికొత్తగా ప్రారంభమైన ఎగ్జిబిషన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలో మొట్ట మొదటి సారిగా లండన్ అడ్మిషన్ ఏర్పాటు అయిందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనలో ముఖద్వారం లండన్ బ్రిడ్జి బోటిక్ అనిమల్ జంతువుల ప్రదర్శన ద్వారా, లండన్ సిటీ లండన్ ప్యాలెస్ ,దుబాయ్ ఫ్రేమ్, పెద్ద పడవ అడ్మిషన్లు కనువిందు చేస్తాయని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి 10 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ వుంటుందని తెలిపారు.పర్యావరణ కాపాడేందుకు ప్లాస్టిక్ నిషేధించామని వారు తెలిపారు .ఈ నెల ఒకటో తేదీ నుండి 30వ తేదీల్లో కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని కరీంనగర్ ప్రజలతోపాటు టూరిస్ట్ లు కూడా వినియోగించుకోవాలని నిర్వాహకుడు మహమ్మద్ ఇలియాస్ ,మహమ్మద్ అలీ, మహమ్మద్ సమీర్ తెలిపారు.

## టేకుర్తి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ని సన్మానించిన కలెక్టర్

**సూర్య, ఇల్లంతకుంట**

గత నెలలో ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో టేకుర్తి మోడల్ స్కూల్ వరుసగా రెండోసారి 100% శాతం ఉత్తీర్ణతను నమోదు చేయగా, బుధవారం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియం లో టేకుర్తి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునిగడప సత్యనారాయణ చారికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శాలువా కప్పి మెమొంటో ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఇంతటి ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషోద్దీన్, శ్రీధర్, సంధ్య, భాగ్య, అమీన్, రవి, తిరుపతి రెడ్డి, అజీమ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య - కథలాపూర్**

మండలంలోని గంభీర్ పూర్ లో బుదవారం జరిగిన బీరప్ప జాతర ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే ను పూర్ణ కుంభంతో ఆహ్వానించి శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలను చల్లగా చూడాలని దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు.అంతకుముందు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ కమిటి సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ జాతర ఉత్సవంలోపీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి జవ్వాజి చౌదరి, ఉరుమల్ల చారి, పబ్బ శ్రీనివాస్, పులి హరి ప్రసాద్, రాజశేఖర్, పంజాల సత్యనారాయణ గౌడ్, జవ్వాజి రవి తదితరులు ఉన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీ

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలో అ మ్మ ఆదర్శ పాఠశాల ప్రోగ్రాం తిమ్మాపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ బుధవారం తిమ్మాపూర్ జిపి, రామకృష్ణ కాలనీ జిపి లలో జరుగుతు న్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో, అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయతీ రాజ్, స్కూల్ హెచ్ఎంలకు, గ్రామ సమైక్య అధ్యక్షరాళ్లకు పనుల చేసే విధానంపై సూచనలు సలహాలు జారీ చేశా రు.ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు నిర్వహించి వెంటనే రికార్డు చేసి అందుబాటులో ఉన్న నిధుల ద్వారా వెంటనే చెల్లింపులు చేయాలని అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయతీరాజ్, స్థానిక ఎంపీడీవో, మండల విద్యాధికారికి తెలిపారు. మండల పంచాయతీ అధికారి తిమ్మాపూర్, తిమ్మాపూర్, రామకృష్ణ కాలనీ పంచాయతీ కార్యదర్శులు, వివో అధ్యక్షరాల్లు పాల్గొన్నారు.

## ఈనెల 20న వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహెూత్సవం

**సూర్య, వీణవంక**

ఈనెల 20న వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహెూత్సవం జరుగునని చిరుతల రామాయణ భక్తమండలి వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీణవంక మండలం ఎలబాక గ్రామంలో చిరుతల రామాయణ పట్టాభిషేక మహెూత్సవం, నూతన భజన వారిచే 20న సీతారామ కళ్యాణ మహెూత్సవం, 21 వాలివధ, 22 న రావణాసురుడి వధ, 23న శ్రీ రామ పట్టాభిషేకం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు, గ్రామ ప్రజలు శ్రీరామ పట్టాభిషేకమునకు విచ్చేసి శ్రీ సీతారాముల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రసమయి జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్**



మాజీ రాష్ట్ర సాంస్కృతిక సారధి మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ 58వ జన్మదినాన్ని పురస్కరించుకుని మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, మానకొండూరు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్,పార్టీ శ్రేణులతో కలసి బుధవారం కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో పార్టీ కార్యకర్తలు, నాయకులు వేడుకలు జరిపి సంబరాలు చేసుకున్నారు.వేడుకలకు హాజరైన జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గన్ని అన్ని రంగాలలో రసమయి బాలకిషన్ అభివృద్ధి చేశారని తెలిపారు. గొప్ప మనసున్న నేత రసమయి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సమితితో వెన్నంటి ఉండి పార్టీకి ప్రజలకు ఒక వారధిలా పని చేస్తున్న గొప్ప నాయకుడు అని తెలిపారు. రసమయి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, పిట్టల మధు, శాత రాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, అడపా శ్రీనివాస్,దండబోయిన శేఖర్, గోపు ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**

I Khaja Isthethyag Ahmed S/o khaja. Muneer Ahmed R/ H. No 10-6-109 kisan nagar, Kar imnagar. here by announce and changed my Father name MUNNER AHMED has been changed to as KHAJA MUNEER AHMED S/O Khaja Gulam Mohammed no he will be known as KHAJA MUNE ER AHMED for all further Pur pose.



# సూర్య

www.suryaa.com




## కృతజ్ఞత కార్యక్రమమా?.... విజయోత్సవ సభనా?

**- బండి సంజయ్ 'గెట్ టు గెదర్'కు వేలాదిగా తరలివచ్చిన జనం**

**-కష్టపడ్డ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు - బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలుపు ఖాయం**

**-బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ బుదవారం "వి" కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన 'గెట్ టు గెదర్' కార్యక్రమానికి వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. ఊహించని తాకిడితో వీ కన్వెన్షన్ మొత్తం జనంతో నిండిపోవడమే కాకుండా రోడ్డు బయట, బొమ్మకల్ బైపాస్ పైనా జనం బారులు తీరారు. దీంతో బొమ్మకల్ బైపాస్ రోడ్డు మొత్తం కిలోమీటర్ల తరబడి స్తంభించిపోయింది. మరోవైపు ఈ గెట్ టు గెదర్ కార్యక్రమానికి వరంగల్, మహబూబాబాద్, నల్లగొండ, పెద్దపల్లి నుండి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థులు ఆరూరి రమేశ్, సీతారాం నాయక్, సైదిరెడ్డి, గోమాస శ్రీనివాస్ తోపాటు బీజేపీ ఎమ్మెల్యేలు పాయల శంకర్, ధన్ పాల్ సూర్యనారాయణ, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు రాణి రుద్రమాదేవి, జెనవాడ సంగప్ప తదితరులు హాజరయ్యారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల ను చూసి అతిథులుగా వచ్చిన నేతలతోపాటు నాయ ుకులంతా ఆశ్చర్య చకితులయ్యారు. ఇది 'గెట్ టు గెదర్' పేరుతో ఏర్పాటు చేసిన కృతజ్ఞత కార్యక్ర మమా? విజయో త్సవ సభనా? అని విస్తుపో యారు. ఈ కార్యక్ర మానికి తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలను చూసిన నేతలంతా బండి సంజయ్ బంపర్ మెజారిటీతో గెలవడం ఖాయమనే సంకే తాలు వెలువడ్డాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ జూన్ 4న వెలువడే ఫలితాలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతల దిమ్మ తిరగడం ఖాయమన్నారు. కేసీఆర్ కు ఈ ఫలితాలు షాక్ ఇవ్వబోతున్నాయ న్నారు. దేశమంతా నరేంద్రమోదీ హవా కొనసాగ ుతోందని, తెలంగాణ అంతటా బీజేపీకి అత్యధిక ఫలితాలు రాబోతు న్నాయన్నారు. ఆరూరి రమేశ్, సీతారాంనాయక్, సైదిరెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ పట్ల ఉన్న అభిమానానికి ఇది నిదర్శన మన్నారు. తెలంగాణ అంతటా అద్భుత ఫలితాలు వస్తున్నాయనడానికి ఇక్కడికి వచ్చిన ప్రజలే ఉదాహరణ అని పేర్కొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జాతీయ అవార్డుకు ఎన్నికైన ఎనుగంటి రాజేష్



**సూర్య జగిత్యాల**

బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం సమాజంలో విశేషంగా కృషి చేస్తున్నవారికి నేషనల్ అవార్డు అందిస్తున్న సందర్భంగా 2024-25 సంవత్సరం కు గాను బాబు జగ్జీవన్ రామ్ నేషనల్ అవార్డుకు జగిత్యాల పట్టణానికి చెందిన ఎనుగంటి రాజేష్ ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు ఎనుగంటి రాజేష్ గత కొన్ని సంవత్సరాలుగా సమాజంలోని అంటరానితనం మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం చేస్తూ అలాగే పూలే అంబేద్కర్ జగ్జీవన్ రామ్ మహనీయుల అడుగు జాడలలో నడుస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం తన వంతుగా కృషి చేసినందుకు ఈ అవార్డును అందిస్తున్నట్లు తెలిపారు జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేలో ఈ అవార్డును అందించనున్నట్లు తెలిపారు. తనకు ఈ అవార్డు రావడానికి కృషిచేసిన బిఎస్ ఏ జాతీయ అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు కాయితి శంకర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బొల్లారపు రాజయ్య బొల్లం విజయ్ బండ శంకర్ నకుమల్ల లక్ష్మీనారాయణ శ్రీరాముల సుదర్శన్ బొల్లం సంపత్ కారంగుల వసంతరావు పాల్గొన్నారు

## కెమెరాలపై ఫోటో వీడియో గ్రాఫర్స్ కు వర్క్ షాప్ నిర్వహించిన కెనాన్ కంపెనీ ప్రతినిధులు



**సూర్య మెట్‌పల్లి:-**

మెట్‌పల్లి పట్టణం లోని వెంకట్ రెడ్డి గార్డెన్స్ లో మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కు కెనన్ కంపెనీ ప్రతినిధులు.అదునాతన కెమెరాలపై అవగాహనా కార్యక్రమం చేపట్టారు ప్రస్తుత ట్రేండింగ్ కు తగ్గట్టుగా కెమెరాలు వాడుతున్నవారు వాటిని ఎలా తీయాలి, ఫోటో వీడియో కెమెరాల వర్క్ ఎలా ఉంటుంది అని వివరిం చారు. మోడల్ ద్వారా ఫోటో షూటింగ్ తీయించారు. ఈ సందర్భంగా కెమెరా క్లబ్ అధ్యక్షులు శ్రీపెరంబుధురి శ్రీధర్ మాట్లాడుతూ ట్రేండింగ్ కు తగ్గట్టుగా కస్టమర్ లకునచ్చే విధంగా ఫోటో లను ప్రతి ఒక్క ఫోటో వీడియో గ్రాఫర్స్ అందివాలన్నారు. ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతిని ధులు పూర?న్, వెంకటేష్, శరత్ సాగర్, కెమెరా క్లబ్ ఉపాధ్యక్షులు పిట్ల రాం ప్రసాద్,చిలివేరి మహేష్, రాజరాపు గంగరాజాం, గుజ్జేటి శ్రీనివాస్, ముదాం శ్రీనివాస్, బాలు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాబా హుండీ లెక్కింపు

**సూర్య, కోరుట్ల టౌన్**

పట్టణ శివారులోని శ్రీ సాయిరామ దేవాలయ హుండీలను గురు వారం లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కాంతారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ హుండీలను మధ్యాహ్నం 1 . 30 నిమిషాలకు ఆలయ మండపంలో దేవాదాయ శాఖ, భక్తుల ఆధ్వర్యంలో లెక్కించనున్నట్లు ఆయన తెలిపారు.

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

**- రూ 5000 జరిమాన**

**సూర్య జగిత్యాల**

మేడిపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన పూదూరి లక్ష్మణ్ హత్య కేసులో నిందితుడు ఓరుగంటి రాజుకు జీవిత ఖైదు తో పాటు రూ 5000 జరిమానా విధిస్తూ జగిత్యాల జిల్లా న్యాయమూర్తి నీలిమ బుధవారం తీర్పు చెప్పారు. 2020 డిసెంబర్ 10 న అదే గ్రామానికి చెందిన లక్ష్మణ్ ను నిందితుడు రాజు కత్తితో పొడిచి చంపాడు. ఈ కేసు లో పీపీగా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా సిఐ రాజశేకర్ రాజు, సిఎంఎస్ ఎస్ఐ రాజునాయక్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించారు. వీరిని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

## కృష్ణారావు త్వరగ కోలుకోవాలని ప్రత్యేక పూజలు చేసిన తిప్పాయపల్లి గ్రామ నాయకులు



**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని బీఆర్ఎస్ పార్టీ కి చెందిన ప్రముఖ సీనియర్ నాయకులు పునుగోటి కృష్ణారావు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై కరీంనగర్ ఆసుపత్రి లో చికిత్స పొందు తు న్నారు. ఆరోగ్య పరిస్తితి ని తెలుసుకున్న తిప్పాయపల్లి గ్రామానికి చెందిన అభిమానులు బీఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు కార్యకర్తలు కృష్ణారావు ఆరోగ్యంగా ఉండాలని తొందరగా కోలుకోవాలని బుధవారం నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో కొబ్బరికాయలు కొట్టి అర్చన చేయించి స్వామివారికిప్రత్యేకంగాపూజలు చేశారు.తొందరగా కోలుకో వాలని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ని మొక్కుకున్నారు. ఈ కార్యక్ర మంలో బొక్కెన కృష్ణ కుమార్, బొడ్డు డేవిడ్ సోలోమోన్, గంగిశెట్టి దేవదాస్, సట్టు శ్రీనివాస్, జెట్టి సురేందర్, వేముల సుదర్శన్, పర్లపల్లి వీరేందర్, పర్లపల్లి బాబు, మెరుగు కుమార స్వామి, జెట్టి హనుమండ్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో కుటుంబ దినోత్సవం

**సూర్య జగిత్యాల**



సమాజాభివృద్ధికి కుటుంబమే సోపానంగా నిలుస్తుందని, కుటుంబాల ప్రగతికి ప్రభు త్వాలు కూడా ప్రధాన భూమికను నిర్వహించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ కుటుంబ దినో త్సవం వేడుకలను ఘనంగా నిర్వపి ంచారు. ఈ సందర్భంగా ఆరు ఆదర్శ కుటుం బాలను సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కుటు ంబాల ప్రాధాన్యతను గుర్తించిన ఐక్యరాజ్య సమితి 1994 లో అంతర్జాతీయ కుటుంబ దినోత్సవంను ప్రతి ఏటా మే 15 న పాటించాలని సభ్యదేశాలకు పిలుపు నిచ్చింది.ప్రతి ఏటా ప్రత్యేక నినాదముతో ఈ దినోత్సవం జరుపుతుండగా 2024 నినాదంగా "వైవిధ్యాన్ని స్వీకరించడమే కుటుంబాలకు బలం "అనే అంశాన్ని తీసుకున్నారన్నారు.భారత దేశంలో దాదాపు 140 కోట్ల జనాభాలో 25 కోట్ల కుటుంబాలు ఉన్నాయని అంచనా కాగా నాటి నుంచి నేటి వరకు ఉమ్మడి కుటుంబాల సంస్కృతి ప్రధానమైన భారత దేశంలో కుటుంబాలు కాలక్రమంలో ఎన్నో మార్పులకు లోనవుతున్నాయని వివరించారు.స్వల్ప వివాదాలతో భార్యాభర్తలు విడిపోవడం,సింగిల్ ఫాదర్ లేదా మదర్ తో పిల్లలు ఎదగడం వంటివి కొన్ని కుటుంబాల్లో కనబడుతున్నాయని, అయితే కుటుంబంతో కాకుండా ఒంటరిగా నివసించే వారిలో శారీరక సమస్యలు పెరుగుతున్నాయని అధ్యయనాలు చెబుతున్నా యన్నారు.నాన్న నాయకత్వం,అమ్మ అమృత ప్రేమ నీడన పెరిగిన పిల్లలు జాతి రత్నాలు అవుతారని,కుటుంబ బందాలను యధాతథంగా ఉంచు కోవడం అవసరమని గుర్తుచే సుకుందా మన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్. దేశాయ్, సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వెల ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మ ంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, కే.సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్, కోశాధికారి సింగం గంగాధర్, సంయుక్త కార్యదర్శి బోబ్బాటి కరుణ,వివిధ సంఘాల ప్రతినిధులు వెంకట్ రామారావు, భాస్కర్ రావు, పురు షోత్తమ రావు,సయ్యద్ యూసుఫ్,కొండాపూర్ యా కూబ్, చిట్ల గంగాధర్,సామ సత్యం రావు,జలజ, విజయ, పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎన్నికైన కాయితి శ్రీనివాస్

**సూర్య జగిత్యాల**



బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం సమాజంలో విశేషంగా కృషి చేస్తున్నవారికి నేషనల్ అవార్డు అందిస్తున్న సందర్భంగా 2024-25 సంవత్సరం కు గాను జగిత్యాల పట్టణానికి చెందిన కాయితి శ్రీనివాస్ ను డా.బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాయితి శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా సమాజంలోని అంటరానితనం,పేదలకు విద్య వైద్యం కోసం ,మూఢనమ్మకాల నిర్మూలనకోసం అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం చేస్తూ పూలే అంబేద్కర్ మహనీయుల అడుగు జాడలలో నడుస్తూ రాజ్యాంగం అమలు రాజ్యాంగ పరిరక్షణ కోసం అహర్నిశలు తన వంతుగా కృషి చేసినందుకు ఈ అవార్డును అందిస్తున్నట్లు తెలిపారు. జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేలో ఈ అవార్డును అందించనున్నట్లు తెలిపారు. తనను ఈ అవార్డు ఎంపికకు కృషిచేసిన బిఎస్ ఏ జాతీయ అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు కాయితి శంకర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ అంబేద్కర్ వాదులు బొల్లం విజయ్,నకుమల్ల లక్ష్మీనారాయణ ,కొప్పుల వెంకటరమణ, పులి గోవర్దన్, బండ శంకర్, ముద్దం ప్రభాకర్,బిట్ల ప్రకాష్,మద్దెల నారాయణ, సుద్దాల జలదీశ్వర్ , కంటే అంజయ్య, కమలాకర్, గాజుల నాగరాజు, బహుజన నాయకులు శ్రీరాముల సుదర్శన్, మనాల పుల్లయ్య, వడ్లకొండ రాజేందర్, వడ్డేపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజులలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

## - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2023-24 యాసంగి సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా అధికారులు, రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 2,11,449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఇంకా 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సన్నద్ధంగా ఉందని, వారం రోజుల వ్యవధిలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## మచ్చలేని నాయకుడు మా ముకుంద రెడ్డి

### - గీట్ల సేవలు మరువలేనివి
### - కునారం లో ఘనంగా ముకుంద రెడ్డి జయంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మచ్చలేని నాయకుడు మా ము కుంద రెడ్డని,పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు గీట్ల ముకుంద రెడ్డి సేవలు తన స్వగ్రామం కునారంతో పాటు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు మరువలేనివని పలువురు స్థానిక నాయకులు పేర్కొన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో గీట్ల 82 వ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేసి పలువురు నాయకులు మాట్లాడుతూ మాట తప్పని మడిమె తిప్పని నాయకుడు ముకుంద రెడ్డి అని, ముకుంద రెడ్డి హయాంలో విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ లు, సీసీ రోడ్డు, లింకు గ్రామాల రహదారులు, తారు రోడ్లు, ఇందిరమ్మ గృహాలు, ఆసరా పింఛన్లతోపాటు అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పెద్దపల్లి ప్రజానీకం, కాంగ్రెస్ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ అభిమానులంతా ఆయన ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డొంకెన మొగిలి, కొల్లూరి రాజమల్లు, సాదనవేన కొమురయ్య, దుంపల పురుషోత్తం, గిట్ల గుణాకర్ రెడ్డి,బందారపు మల్లయ్య, కాగితపు శ్రీనివాస్, దొమ్మటి రాజయ్య, మస్కు కుమార్ ,కవ్వంపల్లి శ్రీకాంత్, కుంభం కుమార్, సిరిపురం శ్రీనివాస్, దాసి శ్రీనివాస్, దోరేటి రామస్వామి, రెడ్డి రాజుల మోహన్, జూపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికి కంటి చూపునిచ్చిన నేత్రదాత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామంలో నివసించే పెరటి అహల్యమ్మ అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందారు. మృతురాలి నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపు వస్తుందని, తన తల్లి మరణానంతరం కూడా ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం ఉంటుందని, మరణించి జీవించే అవకాశం ఉన్నందున , మృతురాలి కొడుకు పెరటి రాజిరెడ్డి కోడలు, అమ్మాయి మరియు కుటుంబ సభ్యులు దుఃఖంలో కూడా సమాజ హితం కోసం ముందుకు వచ్చారు. దీంతో సదాశయ ఫౌండేషన్ లైన్స్ క్లబ్ ఆఫ్-కమాన్పూర్ ద్వారా మృతురాలి నేత్రాలను, టెక్నీషియన్ ఆరిఫ్ సహకారంతో సేకరించారు. నేత్రదాతకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సారా రామకృష్ణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి, గౌరవ సలహాదారు నూకా రమేష్, కమాన్పూర్ మండల అధ్యక్షులు బొజ్జ నరసింహ చారి, జూలపల్లి కన్వీనర్ రామ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. నేత్రదాత కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవి, లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, తదితరులు అభినందించారు.

## బీఆర్ఎస్ పార్టీని నట్టేట ముంచిన టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు

### -ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటమికి వారే కారణం
### -సింగరేణిలో యూనియన్ లేదు
### -పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట

**సూర్య, సెంటినరీ కాలనీ**



బీఆర్ఎస్ పార్టీని నట్టేట ముంచిన ఘనత కొందరు టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు దక్కుతుందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. బుధవారం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎమ్మెల్యే ఎన్నికలలో కొత్తగూడెం నుండి గోలేటి వరకు ఒక ఎమ్మెల్యే గెలవక పోవడానికి కారణం ఆ యూనియన్ నాయకుల అవినీతి కారణమని ఆరోపించారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో తమ యూనియన్ ఉండడం లేదని, ఈ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. యూనియన్ రద్దు చేసినప్పటికీ ఈ మధ్యకాలంలో కొందరు వ్యక్తులు తిరిగి యూనియన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. ఈ యూనియన్ కు అధ్యక్ష, కార్యదర్శులతో బి.ఆర్.ఎస్ పార్టీకి సంబంధం లేదని అన్నారు. ప్రస్తుతం యూనియన్ పెట్టిన నాయకులు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి కోవర్టుగా వ్యవహరిస్తూ అమ్ముడుపోతారని ఆరోపించారు. తాము ఎప్పుడూ సింగరేణి కార్మికుల వెంబడి ఉంటామని, వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ గౌరవ అధ్యక్షులు కేటీఆర్, కవితలు ప్రకటించే వరకు యూనియన్ ఏర్పాటు కాదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు జక్కు రాజేష్, రామగిరి మండల శాఖ అధ్యక్షులు సంకేశి రవీందర్, మాజీ ఏఎంసీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, రైతు సంఘం నాయకుడు మ్యాదరవేణి కుమార్, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, భద్రపు ప్రశాంత్ రావు, మాజీ ఉపసర్పంచ్ దామెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1, సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ గ్రాండ్ టెస్ట్ ల నిర్వహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ లో టీఎస్పీఎస్సీ గ్రూప్-1, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ కు సంబంధించి ప్రిలిమ్స్ గ్రాండ్ టెస్ట్ లు నిర్వహిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా విధానం ఆఫ్ లైన్ పద్ధతిలో నిర్వహించబడుతుందని, ఆసక్తిగల ఉమ్మడి జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లా అభ్యర్థులు www.tsbc-studycircle.cgg.gov.in% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గ్రూప్-1కు సంబంధించి ఈ నెల 18, 20, 22, 24, 25, 27, 29, 31, జూన్ 1, 3 తేదీల్లో ప్రిలిమ్స్ పరీక్ష కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ నందు,యూపీఎస్సీకి సంబంధించి ఈ నెల 23, 26, 28, 30, జూన్ 2, 4, 6, 8, 10, 12 తేదీల్లో పరీక్షలు హైదరాబాద్ స్టడీ సర్కిల్ లో జరుగుతాయని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి సమాచారం కోసం 040-24071178, 040-27077929 నందు సంప్రదించాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ తెలిపారు.

## పోలీసుల సమయస్ఫూర్తితో తప్పిన అగ్ని ప్రమాదం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పోలీసుల సమాస్ఫూర్తితో భారీ అగ్రి ప్రమాదం తప్పింది. వివరాలకు వెళితే పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బంధం పల్లి గ్రామ సమీపంలో రాజీవ్ రహదారి పై బంధం పల్లి కి చెందిన రైతు తన పొలంలో వరిగడ్డలకు నిప్పు పెట్టాడు. ఆ మంటలు క్రమీపిన పెరిగి బంధం పల్లి పెట్రోలు బంకు వరకు వ్యాపించాయి. అదే సమయంలో అటుగా వెళుతున్న పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్ఐ రామస్వామి గమనించి పెట్రోల్ బంకు వద్ద వ్యాపించిన మంటలను పోలీస్ సిబ్బంది శరత్, శ్రీకాంత్, డ్రైవర్ శ్రీనివాస్ ల సహకారంతో ఆర్పి వేసి అనం తరం ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించారు. ఎంతో సమయ స్ఫూర్తితో మంటలను ఆర్పిన పోలీస్ సిబ్బందిని అక్కడున్న వారు అభినందించారు.

## ఈతకు వెళ్లి యువకుడి మృతి

**సూర్య ఓదెల**



ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో బుధవారం రోజు విషాదం చోటుచేసుకుంది. ఈత సరదా మరో ప్రాణాన్ని బలి తీసుకుంది. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని, కడుపు కోతను మిగిల్చింది. గ్రామానికి చెందిన దొడ్డిపల్లి అరవింద్ స్నేహితులతో కలిసి వ్యవ సాయ బావిలో ఈతకు వెళ్లాడు. ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు బావి లో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తయినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న పోత్కప ల్లి ఎస్సై అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా గీట్ల జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



అభివృద్ధి ప్రదాత, పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గీట్ల ముకుందరెడ్డి గారి 80వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నివాళులర్పించారు. గీట్లను పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఎన్నడు మరిచిపోరని ఆయన చేసిన అభివృద్ధి కలకాలం నిలిచి ఉంటుందని కొనియాడారు. దండ నరసింహ రెడ్డి గారు, కుంభం సంతోష్ కుమార్, పైడా రవి, అమలాపురపు ఆనంద్,కొండి సతీష్, బండి సతీష్,కడార్ల శ్రీనివాస్, పెద్ది వెంకటేష్,బండారి సునీల్ గౌడ్, ఎండి తాజ్, గుమ్మడి ప్రసాద్, కనుకుంట్ల సదానందం, కాగితం శ్రీనివాస్, తిరుమలేష్, మల్లెత్తుల లక్ష్మణ్ యాదవ్, వెంకన్న, కుంభం మహేందర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పండ్లు పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తన పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని గిరిజన చెంచు తెగకు చెందిన నిరుపేద కుటుంబాలకు పండ్లు పంపిణీ చేశారు. తన కుమారుడు ఈర్ల ఆదర్శ్ తో కలిసి ఆయన 50 మందికి 12 డజన్ల అరటి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ అడవుల్లో, చేను, చేలుకల్లో కాపలాదారులుగా ఉంటూ పిల్లల్ని తమ వెంట తీసుకెళ్తున్నారని, దాంతో పిల్లల చదువు వెనుకపడుతోం దన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్దనే ఉంటూ పిల్లల్ని రెగ్యులర్ గా బడికి పంపించాలని వారిని బాగా చదివించాలని ఆయన కోరారు. డిగ్రీ వరకు చదువకుంటే ఎస్టీ కేటగిరీ కింద తప్పకుండా ఉద్యోగం, ఉపాధి దొరుకు తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని బడి మాన్పించకుండా బాగా చదివిం చాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆడ పిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదని, బాల్య వివాహాల వల్ల వారి ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ నూతన జీవన విధానాన్ని అలవర్చుకొని, మెరుగైన జీవనం సాగించాలని ఈర్ల సమ్మయ్య వారికి సూచించారు.

# ఇక కోరుకుంటే పెయ్యదూడలే పుడతాయి

**– జిల్లాలో సాంకేతికత పద్ధతితో**
**– తొలి పెయ్యదూడ జననం**

**సూర్య జూలపల్లి**

పాడి రైతులు ఆవులు,గేదెల్లో ఏ దూడలు కావాలని కోరుకుంటారు... సహజంగా ఎవరైనా పెయ్య దూడలు (ఆడ) కావాలని ఆకాంక్షిస్తారు. కృత్రిమ గర్భధారణ సూదులు వేస్తున్నా.. పుట్టేది ఆడదూడా.. మగదూడా అనేది తెలియని పరిస్థితి. ఇప్పుడు పాడి అభివృద్ధికి ఆడదూడలే పుట్టించుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. దానినే లింగ నిర్ధారణ వీర్యం (సార్టెడ్ సెక్స్ సెమన్) అంటారు. ఈ విధానం ద్వారా 95 శాతం పెయ్య దూడలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది.పెయ్య దూడల జననం ద్వారా పాల దిగుబడిని, రైతు ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చు. లింగనిర్ధారణ వీర్యం సాంకేతికతను కృత్రిమ గర్భధారణద్వారా రైతులకు అందుబాటులో ఉంచడం, పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు దోహదపడుతోంది. నేడు విద్యావంతులైన నిరుద్యోగులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అటువంటి వారికి ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుంది. గత ఏడాది జూన్ మాసం నుండి మండలంలో పశువులకు కృత్రిమ గర్భధారణ సూది వేసి పెయ్య దూడలు అభివృద్ధి చేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. మండలంలో గోపాలమిత్ర మంద మల్లేశం సుమారు 50 పశువులకులింగనిర్ధారణ వీర్యంతో సూది వేయగా జూలపల్లి మండల కేంద్రానికి చెందిన దారవేని స్వరూప-రవి పాడి రైతు ఆవుకు మంగళవారం పెయ్యదూడ జన్మించింది. ఇది పెద్దపల్లి జిల్లాలో తొలి ఫలితమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా పశు గనాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ అన్నారు.



**సబ్సిడీపై కృత్రిమ గర్భధారణ వీర్యం....**

లింగనిర్ధారణ వీర్యాన్ని వెటర్నరీ రీసెర్చ్ కేంద్రాల్లో అధిక పాలసార ఉన్న ఆంబోతుల నుంచి సేకరించారు. ఆడదూడలే పుట్టే విధంగా లింగనిర్ధారణ వీర్యాన్ని వృద్ధి చేస్తారు.తాజాగా మరింత సాంకేతికతతో అభివృద్ధి చేసిన లింగనిర్ధారణ వీర్యంతో ముర్రా గేదెలతో పాటు జెర్సీ, ఆవు జాతులైన గిర్, సాహివాల్, హెచ్ఎఫ్ ఆవులకు కృత్రిమ గర్భధారణ సూదులు వేస్తారు. ఒక డోసు పూర్తి ధర రూ.675 ఉండగా... కేంద్రం రూ.425 సబ్సిడీ ఇస్తుంది. రైతు రూ.250 చెల్లించాల్సి ఉంది. లింగనిర్ధారణ వీర్యం ద్వారా 95 శాతంపైగా పెయ్యదూడలే పుట్టే అవకాశం ఉంది. ఒక ఆవు లేదా గేదెకు రెండ డోసుల వరకు ఇచ్చే అవకాశం ఉంది. ఆవులు, గేదెలు ఎదకు రావడాన్ని గుర్తించి ఈ వీర్యంతో కృత్రిమ గర్భధారణ సూదులు వేయించాలి. ఎదకు వచ్చిన 12 గంటల నుంచి 24 గంటలలోపు సూదులు వేయించాల్సి ఉంది. మొదటి డోసు వేసినపుడు చూడికట్టకపోతే రెండవసారి వేయంచవచ్చు. అపుడు కూడా చూడికట్టకపోతే రెండుసార్లు వారు చెల్లించిన మొత్తం 500 రైతుకు తిరిగి చెల్లిస్తామని తెలిపారు

**పెద్ద ఎత్తున అమలు చేస్తున్నాం...**

లింగనిర్ధారణ వీర్యంతో ఒంగోలు జాతి మినహా మిగిలిన అన్ని ఆవు, గేదె జాతి పశువులకు కృత్రిమ గర్భధారణ చేయవచ్చు. దీని ద్వారా 90 నుంచి 95 శాతం వరకు ఆడదూడలే పుట్టే అవకాశం ఉంది. పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేస్తోంది.

**– రాఘవజి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పశు గనాభివృద్ధి సంస్థ సూపర్వైజర్**

# సిబ్బంది కృషి ఫలితంగానే పెద్దపెల్లికి ప్రథమ స్థానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఏప్రిల్ 2024 సంబంధించి అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ (సబ్ డివిజన్, డివిజన్, సర్కిల్) పని పూర్తి చేసిన, అన్ని రకాల పనులపై సాధించిన ప్రగతిని దృష్టిలో ఉంచుకొని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ర్యాంకులను ప్రకటించడం జరిగిందని, 16 సర్కిల్ లలో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, ప్రతి ఒక్క సిబ్బంది చిత్తశుద్ధితో కష్టపడి పని చేయడం వల్లనే ఇది సాధ్యమైందని పెద్దపల్లి సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటీ వరుణ్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పెద్దపల్లి సూపరిం టెండెంట్ ఇంజనీర్ సుదర్శనం పాల్గొన్నారు. కంపెనీలో ఉన్న 16 సర్కిలలో పెద్దపెల్లి జిల్లాకు ప్రథమ ర్యాంకు వచ్చినట్లు, అదే విధంగా అసిస్టెం ట్ ఇంజనీర్లలో సైపుద్దీన్ కాట్నపల్లి ప్రథమ ర్యాంకు, సబ్ డివిజన్ విభాగంలో సుల్తానాబాద్ కు రెండవ ర్యాంకు, గోదావరిఖని సబ్ డివిజన్ కు మూడవ ర్యాంకు, డివిజన్లో పెద్దపల్లి డివిజన్ కు రెండవ ర్యాంకు, మంథని డివిజన్ కు మూడవ ర్యాంకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం మాట్లాడుతూ ఆపరేషన్ మెయింటెనెన్స్ స్టాప్ నుంచి ఫోర్ మెన్ వరకు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్ నుండి డివిజన్ ఇంజనీర్ వరకు, సీనియర్ అకౌంట్ ఆఫీసర్లు, అకౌంట్ ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్ నుంచి అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ వరకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయడం వల్ల పెద్దపల్లి జిల్లా కంపెనీలో ప్రథమ స్థానం సాధించిందని అన్నారు. మే నెలలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు ఉండటం వలన విద్యుత్ వినియోగం పోయిన సంవత్సరం కంటే అదనంగా డిమాండ్ ఉన్నప్పటికీ అవాంతరాలు లేకుండా విద్యుత్ సరఫరా వినియోగదారులకు అందజేస్తున్నామని, దానికోసం అందరూ కష్టపడి పని చేసి అదనపు ట్రాన్స్ఫార్మర్లు కావలసిన చోట పెట్టి లో వోల్టేజ్ ఎక్కడా లేకుండా చూస్తున్నామని అన్నారు. గృహ అవసరాలకు, వాణిజ్యపరంగా కొత్త కనెక్షన్ కావలసినవారు దగ్గర్లో ఉన్న మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, వెంటనే కరెంట్ కనెక్షన్ ఇస్తామని, వ్యవసాయ బావులకు కూడా కావాల్సిన వారికి యుద్ధ ప్రాతిపదికన కనెక్షన్ అందజేయడం జరుగుతుందని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుదర్శనం తెలిపారు.

## అనుమతులతోనే.. జూలపల్లి పెద్ద చెరువులో..మట్టి తవ్వకాలు..!

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోని పెద్ద చెరువులో అనుమతుల మేరకే మట్టి పూడిక తీత పనులు నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా మైనింగ్ ఏ. డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా.. విలేకర్లతో మాట్లాడారు.కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి పెద్ద చెరువులో నిబంధనలు అతిక్రమించి మట్టి తవ్వకాలు చేస్తున్నారని వచ్చిన పిర్యాదుల మేరకు ఇక్కడకు రావడం జరిగిందని చెప్పారు. జూలపల్లి పెద్ద చెరువులో పూడిక మట్టి తరలింపు కోసం ఓ బ్రిక్స్ సంస్థ నిర్వాహకులు నిబంధనల మేరకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందారని వెల్లడించారు. ఒక ఇటుక బట్టీ వ్యాపారి జూలపల్లి పెద్ద చెరువు నుండి మొదటి విడతగా 4 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు కోసం అనుమతి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ బ్రిక్స్ సంస్థ తరుపున మొత్తం 60 వేల క్యూబిక్ మీటర్లకు సంబంధించిన మట్టి తరలింపుకు అనుమతులు పొందారన్నారు. వీరికి జూలపల్లి పెద్ద చెరువులో మట్టి తరలింపుకు ఈ నెల 21 వరకు గడువు ఉందని వెల్లడించారు. ఈ చెరువులో నుండి మట్టి తరలింపు ప్రక్రియ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నిర్వహించాలిసి ఉంటుందని వెల్లడించారు. రాత్రి వేళల్లో మట్టి తరలింపు చర్యలు చేపట్టారాదనీ హెచ్చరించారు. నియమ నిబంధనలు పాటించకుంటే చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టంగా వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఇలా అనుమతులు ఇచ్చే అధికారం ఉంటుందా అని ప్రశ్నిస్తే ఎన్నికల కోడ్ కు దీనికి ఎం సంబంధం లేదన్నారు. నిబంధనలు అతిక్రమిచకుండా పర్యవేక్షిస్థామని, నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వెళ్ళడించారు. ఆయన వెంట నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులు ఉన్నారు.

## ఎంఐఎం నాయకులు పైన కేసు నమోదు చేయాలి

**-మండల బిజెపి అధ్యక్షుడు ములుమూరు శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



బ్రాహ్మణ స్త్రీ పైన అసభ్యకరంగా మాట్లాడిన ఎంఐఎం నాయకులు పైన కేసు నమోదు చేయాలని రామగిరి మండలం బిజెపి అధ్యక్షుడు ములుమూరు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హైదరా బాదు పార్లమెంటు అభ్యర్థి కొంపెల్లి మాధవి లత పైన ఎంఐఎం గుండాలు ఒక మహిళా అని చూడకుండా ఇష్టారాజ్యంగా నాన్న బూతులు తిట్టారని, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు వారికి తొత్తుగా ఉండడం వలన వారి అరాచకాలు ఎక్కువైతున్నాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మహిళలందరినీ శ్రీ శక్తి అని సంబోధిస్తే, వీరు మహిళలను అగౌరవపరుస్తూ ఉన్నారని అన్నారు. బ్రాహ్మణ స్త్రీ అయ్యుండి పాతబస్తీ అభివృద్ధి కోసం మాట్లాడితే ఆమె పైన ఎంఐఎం గుండాలు దాడికి కూడా ప్రయత్నించారని, పేరుకే 144 సెక్షన్ అని, హైదరాబాదులో వందల మంది గుంపులుగా తిరిగిన పట్టించుకోని అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు గా వ్యవహరించారన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ప్రజాబలం ఉంటే ఎంఐఎం నాయకులనీ ఓడించాలని ఎందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కూడా హైదరాబాద్ లో ప్రచారానికి తిరగలేదని, టిఆర్ఎస్ నుండి కేసీఆర్ హైదరాబా దులో బస్సు యాత్ర ఎందుకు చేయలేదని విమర్శించారు. ఇప్ప టికైనా ఎలక్షన్ కమిషన్ చట్టపరంగా చర్యలు తీసుకొని వారి పైన పీడి యాక్ట్ నమోదు చేయాలని బీజేపీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు...

**సూర్య-పెద్దపల్లి టౌన్**



మున్సిపల్ చైర్మన్ మమత రెడ్డి జన్మదిన వేడుకలు పెద్దపల్లి లో ఘనంగా నిర్వహించారు. వారిలో మున్సిపల్ కౌన్సిలర్స్ సరేష్ బాబు వెంకటేష్ కార్తీక్ శ్రీధర్ చంద్రశేఖర్ పలువురు బి ఆర్ ఎస్ నాయకులు యెన్నం రవి వాసు లవన్ అఖిల్ వెంకటేష్ పాల్గొన్నారు.

## కార్మిక శాఖకు మంత్రిని వెల్ఫేర్ బోర్డుకు చైర్మన్‌ను నియమించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడిచిన కూడా ఇప్పటివరకు కార్మిక శాఖ మంత్రి ని కేటాయించలేదు, వెంటనే ఆ శాఖకు మంత్రిని నియమించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండలం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ కార్మిక శాఖకు మంత్రినీ, వెల్ఫేర్ బోర్డుకు చైర్మన్ ను నియమించి గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను, కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు. లేబర్ ఇన్సూరెన్స్ కార్డుకు ఆధార్ తో బయోమెట్రిక్ అనుసంధానం చేయడంతో పాత కార్డు లో పేర్లలో తప్పుడు దొర్లకంతో కార్మికులు కార్డు రెన్యువల్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ , సురేష్, ఎస్ కే షరీఫ్, సంపత్ , సంతోష్, రాయమల్లు సంతోష్ రాములు పాల్గొన్నారు.

## రత్నపూర్‌లో ఎల్లమ్మ ఉత్సవాలకు ముస్తాబు

**-నేటి నుంచి 22 వ తేదీ వరకు ...**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఉత్సవాలకు దేవాలయం ముస్తాబయింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని గౌడ సంఘం అధ్యక్షులు ముక్కెర ఓదెలు, దేవాలయం చైర్మన్ ముక్కెర జంగేటి కుమార్, కెక్కర్ల శ్రీనివాస్, దాసరి రామన్న, మోత్కూరి శ్రీనివాస్, ముక్కెర సతీష్, కెక్కర్ల సమ్మయ్య, కెక్కర్ల రమేష్, ముక్కెర సత్తయ్య, ముక్కెర చిన్నా, కెక్కర్ల రాకేష్, పబ్బ మొగిలి, నగునూరి సతీష్ తెలిపారు. గురువారం పోచమ్మ ఉత్సవాలు, 17, 18 న జోగు కార్యక్రమం 19-22 వ తేదీ వరకు రేణుక ఎల్లమ్మ కొలువు ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ...

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యురాలు బొంతల చిన్నక్క కాలుకు శస్త్ర చికిత్స జరగగా తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ, టౌన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుర్కి కొమురయ్య, కోశాధికారి బొంతల సదానందం, బొంతల రమేష్, బేగంపేట యూత్ కన్వీనర్ నేదురు సురేష్, ఏటా రమేష్, ఊదరి రాజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ సాయి కిరణ్, నగునూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటనరీ కాలనీ అంగడి బజార్ లో ప్రతి బుధవారం రోజున చిరువర్తకులకు మరియు ప్రజలకు శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేష్ సహకారంతో ప్రస్తుతం ఉన్న ఎండ తీవ్రతల వల్ల వర్తకులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తమ వంతుగా సహాయ పడాలనే ఉద్దేశంతో విజయవంతంగా ఐదవ వారం మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు వినయ్, గంధి శ్రీనివాస్, మేకల మారుతి యాదవ్,వెంకటేష్, సమ్మయ్య,రహీం పాల్గొన్నారు.



# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 16 మే 2024




# పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు

**- వాలీబాల్,కబడ్డీ క్రీడాకారులకు ఆహ్వానం**

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీర ప్రసాద్**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, పోలీస్ శాఖ అధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంటు లో భాగంగా వేములవాడ పట్టణ స్థాయి లో వేములవాడ పట్టణ పోలీసుల అధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతీ వార్డు నుండి,అర్బన్ గ్రామాల నుండి ఒక కబడ్డీ, ఒక వాలీబాల్ టీం కి అవకాశం ఇస్తున్నట్లు,ఆసక్తి కలిగిన క్రీడాకారులు బుధవారం సాయంత్రం 4 గంటల లోపు తమ టీం వివరాలను పోలీస్ స్టేషన్లో ఇవ్వవలసిందిగా కోరుతున్నామని, 9666797179 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి కూడా వివరాలు తెలియచేయాలని,మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెండు జట్లను జిల్లా స్థాయిలో ఆడించడం జరుగుతుందని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్ ఎక్కిన అన్నదాతలు

**- ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల ఆందోళన**

**సూర్య కోనరావుపేట**



ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. కొను గోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువెళ్లి రోజులు గడుస్తున్నా.. కొనుగోలు చేయడం లేదంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట లో రైతన్నలు బుధవారం ఆందోళన దిగారు.మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి పై ధర్నా నిర్వహించిన రైతన్నలు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేసి ఆవేదన చెందారు. దాదాపు ఏడు రోజుల నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు జరగడం లేదని..లారీల కొరత,మిల్లర్లు అన్ లోడ్ చేయడంలో జాప్యం తో సెంటర్ నిర్వాహకులు తూకం వేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. రోహిణి కార్తె వేళవుతున్నా ఇంకా ధాన్యం పూర్తి కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే కొనుగోళ్ళు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు:ఎస్ఐ డి.సుధాకర్

**-మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు**

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల కేంద్రంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎస్సై డి సుధాకర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది అని అయినా అన్నారు. సిరిసిల్ల కి చెందిన ఫాకిరమహమ్మద్,సతీష్, హుస్సేన్, రాము , రామకృష్ణ ఇబ్రహీం పూర్ కి చెందిన బిక్షపతి, లపై కేసులు నమోదు చేయడం జరిగింది అని అయన తెలిపారు .ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. వాహనాల తనిఖీలలో ఏ ఎస్సై చంద్రమౌళి, కానిస్టేబుల్ లు నరేందర్, సంపత్ , రామ్మోహన్ , శ్రీనివాస్ లు , పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థికసాయం అందజేత

**- మానవత్వాన్ని చాటుకున్న మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు**

**సూర్య టౌన్, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఓ నిరుపేద విద్యార్థి బీటెక్ ఫైనల్ ఇయర్ పరీక్ష ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్నాడని సమాచారం అందుకున్న మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మోటూరి మధు,మంచాల శ్రీకాంత్,చేపూరి నాగరాజు తక్షణమే స్పందించి నగదు రూ.10 వేలు ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో సదరు విద్యార్థి, విద్యార్థి కుటుంబ సభ్యులు ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల బస్టాండ్ ఆవరణ లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో అదే గ్రామానికి చెందిన ఎల్ల రమేష్ అనే యువకునికి తీవ్ర గాయాలయ్యాయి గ్రామ ప్రజల కథనం ప్రకారం యువకుడు ద్విచక్ర వాహనంపై చందుర్తి వైపు వస్తుండగా కరీంనగర్ నుంచి మానాల వెళ్తున్న కారు ట్రాకర్‌ను తప్పించబోయి ద్విచక్ర వాహనం కారు ఢీకొన డంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకునికి తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ లో వేములవాడ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు ప్రజలు తెలిపారు

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల ఫీ గడువు పెంపు

**సూర్య జగిత్యాల**

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు మే 2024 జరగబోయే పరీక్షలలో హాజరయ్యే విద్యార్థులకు 1000 రూపాయల అపరాధ రుసుముతో ఎగ్జామినేషన్ ఫీజు చెల్లించడానికి ఈ నెల 16వ తేదీ చివరి తేదీ అని ఇంటర్ విద్య నోడల్ అధికారి బి. నారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు కావున ఎవరైనా విద్యార్థులు అపరాధ రుసుముతో పరీక్ష ఫీ చెల్లించాలనుకునేవారు మీ మీ కళాశాల ప్రిన్సిపాల్‌ను కలిసి పరీక్ష ఫీ చెల్లించాలని సూచించారు.

## కూతురుపై లైంగిక దాడి చేసిన వ్యక్తికి 25 సంవత్సరాల కారాగార శిక్ష

**సూర్య -కోరుట్ల**

కూతురుపై లైంగిక దాడి చేసిన వ్యక్తికి 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు కోరుట్ల ఎస్సై కిరణ్ కుమార్ ఆయన తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 14. 2022 న ఎకిన్పూర్ గ్రామానికి చెందిన ఎల్లాల తుకారాం (40) అను వ్యక్తి తన మైనర్ కూతురుపై లైంగిక దాడి చేసిన విషయంలో బుధవారం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ ఫోక్సో కోర్టు జగిత్యాల నీలిమ నేరస్తునికి 25 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష , 10,000/-జరిమానతో పాటు 3 లక్షల రూపాయల పరిహారాన్ని బాధితురాలికి ఇవ్వాల్సిందిగా తీర్పు జారీ చేశారు.ఇట్టి కేసులో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కే. రాజశేఖర్ రాజు ని, కోర్టు పి. పి. జె. మల్లికార్జున్ ,లైజనింగ్ ఆఫీసర్ జి. రాజునాయక్ (ఎస్.ఐ) కోర్టు కానిస్టేబుల్ బి. రాజు, నీల నాయక్ నుజగిత్యాల ఎస్పీ అభినందించారు.

## బావిలో పడి వృద్ధుడు మృతి

**సూర్య, వీణవంక**



బహిర్భూమికి వెళ్లి వృద్ధుడు మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణ వంక మండలం కిష్టంపేట గ్రామానికి చెంది న బొద్దుల బాలయ్య (98) బుధవారం బహి ర్భూమికి వెళ్లి చాలా సేపటి వరకు తిరిగి ఇంటికి రాకపోయేసరికి కు టుంబ సభ్యులు అనుమానంతో వెతికగా ఇంటికి దగ్గరలో గల అప్పాల శ్రీనివాస్ బావి ప్రక్కన చెప్పులు, చేతి కర్ర కనబడ్డాయి. అనుమానంతో పక్కనే గల బావిలో పాతాళగరియాతో వెతకగా బాలయ్య శవం కనిపిం చింది. వెంటనే బయటకు బాలయ్య శవాన్ని తీశారు. మా తాత మతిస్థి మితం సరిగా లేక బహిర్భూమికి వెళ్ళగా ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయాడని మృతుని మనవడు బొద్దుల రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## శ్రీ బీరప్ప కామారాతి జాతర కళ్యాణం

**- పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో శ్రీ బీరప్ప కామారాతి జాతర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఎంపీటీసీలు వనజ,అక్కేనపల్లి ఉపేందర్, తాజా మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూస రవీందర్, కనకయ్య, సంబ లక్ష్మిరాజం ,జాగిరి శోభన్, వంగపల్లి రాజిరెడ్డి, జంగా సత్యం, జాగిరి వెంకటేష్, లక్ష్మారెడ్డి ,ఎండి బాబు ,వినోద్ రెడ్డి ,మునీందర్ గోపాల్, శ్రీనివాస్ రెడ్డి ,రమేష్, లక్ష్మయ్య, కరుణాకర్, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లోనే మగ బిడ్డకు జన్మనిచ్చిన గర్భిణి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామా నికి చెందిన గంట స్వప్న అనే గర్భిణీ బుధవారం తెల్లవారు జామున పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారమ ఇవ్వగా అంబులెన్స్ లో గర్భిణీని ప్రశాంత్ కోసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ సిబ్బంది తీసుకెళ్తుండగా మార్గమధ్యలో నే అంబులెన్స్ లోనే స్వప్న ప్రసవించి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది అనంతరము తల్లి బిడ్డలను చందుర్తి ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు 108 అంబులెన్స్ డ్రైవర్ బాబుకు అలాగే సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## ఉపాధ్యాయులపై లాఠీఛార్జ్ అమానుషం

**- టిపియుఎస్ రాజన్న సిరిసిల్ల శాఖ**

**సూర్య బోయినపల్లి**



కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జీవో 596 ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన రెమ్యూనరేషన్ అడిగిన నారాయణ ఖేడ్ ఉద్యోగ,ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయడం సరైనది కాదని టి పి యు ఎస్ సిరిసిల్ల జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తూ లాఠీఛార్జ్ చేసిన అధికారులు, పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని జిల్లాలో చెల్లించిన విధంగానే రెమ్యూనరేషన్ ఇవ్వాలి. కానీ సముచిత రెమ్యూనరేషన్ చెల్లించకుండా అమానుషంగా ఉపాధ్యాయులపై లాఠీఛార్జ్ చేయడం సరైనది కాదని, అందుకు బాధ్యులు అయినా అధికారులపై చర్యలు తీసుకోవాలని టి పి యు ఎస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి లెంకల జయకృష్ణ రెడ్డి తెలిపారు.

# పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీ గెలుపు ఖాయం

- ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**సూర్య ధర్మపురి:**
ఈనెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీ గెలవడం ఖాయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పాత్రికేయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే 6 గ్యారెంటీలలో నాలుగింటిని అమలు చేయడం జరిగిందని, మిగిలిన రెండు గ్యారెంటీలను త్వరలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన టెంపుల్ సిటీ అభివృద్ధి, పాల్ టెక్నిక్ కళాశాల, ఐటీఐ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వంటి తదితర సమస్యలను తీసుకెళ్ళా న్నారు. పత్తిపాక రిజర్వయర్, రోళ్ళ వాగు ప్రాజెక్ట్ లను పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందిస్తామని అన్నారు. పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపి ఎన్నికల్లో గడ్డం వంశీ బారి మెజారిటీతో గెలుపొందుతారని తెలిపారు. ఆగస్టు 15 లోపు రాష్ట్రంలో ఉన్న రైతుల రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగిందని, ముఖ్యమంత్రి పైన మాకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. మిల్లర్లు 5 నుండి 6 కిలోలు తాలు, తప్ప పేరు తో కటింగ్ చేస్తుంటే మంత్రి హోదాలో ఉన్నప్పుడు కొప్పుల ఈశ్వర్ కనీసం ఒక మాట మాట్లాడలేదన్నారు. ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు పాలించి, ఉద్యమ పార్టీగా పేరు పొందిన టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చిన పార్టీ నాలుగు నెలలకే అస్త్ర సన్యాసం స్వీకరిస్తుందని తాము ఊహించలేదన్నారు. పోలింగ్ రోజు మధ్యాహ్నం 2 గంటల తర్వాత బీఆర్ఎస్ నాయకులు తాము గెలువలేమని, కాంగ్రెస్ పార్టీ గెలువకూడదన్న ఆలోచనతో బీజేపీ కి ఓటు వేయమని ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు. గని కార్మికుడికి, శ్రీమంతుడి కి మధ్య పోటీ అని ప్రచారం చేస కున్న కొప్పుల ఈశ్వర్ చివరి నిమిషం వరకు ప్రజలను ఓటు ఎందుకు అడగలేకపోయారని ప్రశ్నించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. గురువారం సివిల్ సప్లై మినిస్టర్ ను కలిసి ధర్మ పురి నియోజకవర్గ రైతాంగానికి సంబంధించి మిల్లులను పెంచి ధర్మపురి నియోజక వర్గ రైతం గానికి సంబంధించిన ప్రతి గింజను త్వరిత గతి న కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోమని కోరుతామన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్న కూతురుపై అత్యాచారం

- నిందితునికి 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

- రూ 10,000 జరిమాన

**సూర్య జగిత్యాల**
కన్న కూతురుపై అత్యాచారం చేసిన కసాయి తండ్రికి 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ 10,000 జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి నీలిమ బుధవారం తీర్పు చెప్పారు. కోరుట్లకు చెందిన ఎల్లాల తుకారం 2022 అక్టోబర్ 14 రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో మైనర్ బాలిక అయిన కన్న కూతురిపై అత్యాచారం చేశాడు. బాధిత బాలిక అన్న మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేశారు. సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితుని పై నేరం రుజువు కాగా 25 సంవత్సరాల కఠిన కారగార శిక్ష, రూ 10,000 జరిమాన, బాధిత బాలికకు 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు. ఈ కేసులో పీపీగా మల్లికార్జున్,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా డీఎస్పీ రాజశేకర్ రాజు, ఎస్సై సతీష్, సిఎంఎస్ ఎస్ఐ రాజు నాయక్, సిఎంఎస్ కానిస్టేబుల్స్ కిరణ్, రాజులు కోర్ట్ కానిస్టేబుల్ నీల నాయక్ లు కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. నిందితు లకు శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

# మీ ఇల్లు లాగా పాఠశాలలను చూసుకోవాలి..

- విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి
- సక్సెస్ సాధించిన హెచ్ఎంలకు నగదు బహుమతి అందిస్తా..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- పదో తరగతి పరీక్ష ఫలితాలపై సమీక్ష
- 100% ఉత్తీర్ణం సాధించిన పాఠశాలల హెచ్ఎంలకు ఘన సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
మీ ఇల్లును ఎంత బాధ్యతా యుతంగా చూసుకుంటారో.. అదే బాధ్యతతో ప్రభుత్వ పాఠశాలలను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్ఎం లకు సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎం లతో పదో తరగతి ఫలితాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అలాగే పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల హెచ్ఎం లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బాగుంటేనే ప్రజల నుంచి ఆదరణ ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అందరూ కృషి చేయాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తాగునీరు, టాయిలెట్స్ ,విద్యుత్ సరఫరా, అదనపు తరగతి గదుల నిర్మాణం తదితర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని పేర్కొన్నారు. పాఠశాలలకు సంబంధించిన ఏ సమస్య ఉన్న తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని హెచ్ఎం లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని రంగాల్లో సక్సెస్ ఫుల్ గా తీర్చిదిద్దిన పది మంది హెచ్ఎంలను ఎంపిక చేసి నగదు బహుమతి అందిస్తానని వెల్లడించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన వారికి అభినందనలు తెలుపుతున్నారని చెప్పారు. జిల్లాస్థాయిలో ఉపాధ్యాయులకు సబ్జెక్టు వర్క్ షాపులు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రతివారం జిల్లాలో ఒక పాఠశాలను సందర్శిస్తానని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యాభివృద్ధికి హెచ్ఎంలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. జూన్ 3 నుంచి 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఫెయిల్ అయిన విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని సూచించారు. 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు షూస్ అందించేందుకు చర్యలు అందించేందు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లు త్వరగా అందించేలా చూడాలని ఆదేశించారు. పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిన 84 పాఠశాలల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఈవో జనార్దన్ రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి, ఏ ఎం ఓ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఎంఈఓలు, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దర్వేశ్ అలీ ఉర్సు ఉత్సవాలు

- వేలాదిగ తరలి వచ్చిన భక్తులు



**సూర్య ,ఎల్లారెడ్డిపేట:**
సింగారం గ్రామం లోని దర్వేశ్ అలి దర్గా జిల్లా లోని అతి పెద్ద దర్గగ పేరు గాంచింది ప్రతి సంవ త్సరం లాగే ఈ సంవత్సరం ఉర్సు ఉత్సవాలు ఘనంగ జరిగాయి. బుధవారం సాయంత్రం వేళా సంథల్ షరీఫ్ (గంధలేపనం) ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఎల్లారెడ్డిపేట లోని , ఉర్సు నిర్వాహకులు షేక్ అజీజ్ ఇంటి నుంచి సందల్ షరీఫ్ (గంధలేపనం) ఉత్సవం ప్రారంభం కావ డంతో మేళాతాళాల మధ్య భక్తులు నృత్యాలతో, గుర్రాలతో విన్యాసలతో గంధలేప నాన్ని ఎల్లారెడ్డిపేట నుండి గుర్రాల భగి పైన సందల్ ను సింగారం దర్వేశ్ అలీ దర్గా వరకు ఊరేగింపు చేసారు. కుల మతాలకు అతీతంగా తండోపా తండాలుగ భక్తులు తరలి వచ్చి దర్వేశ్ అలీ దర్గా ను దర్శించుకొని ముడుపులు కట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. కళాబృందా లచే కవ్వాలి ,దైవభక్తి గీతాల కార్యక్రమం నిర్వహిం చారు. దీనికి ఉరుసు నిర్వాహకులు షేక్ అజీజ్ భక్తులకు భోజన సదుపాయం, మంచి నీటి సదుపాయం కల్పించి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. షేక్ గులాం, రియాజ్, షేక్ షారుఖ్, గౌస్, షర్ఫుద్దీన్, సయ్యద్ లాల్ మొహమ్మద్, జహంగీర్, ఇర్ఫాన్, మొహమ్మద్ హైమద్, మొహమ్మద్ జాఫర్, ఇమ్రాన్, సదాబ్, మొహమ్మద్ రఫిక్ ,మొహమ్మద్ తాజోద్దీన్, మొహమ్మద్ తాజ్,సమీర్, మత పెద్దలు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రత సిబ్బంది అలర్ట్ గా ఉండాలి..

- స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను పరిశీలించిన జిల్లా కలెక్టర్, సీపీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజ్ లో భద్రపరిచిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద పోలీస్ భద్రతను బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి పరిశీలించారు. వేరువేరుగా భద్రపరిచిన అన్ని స్ట్రాంగ్ రూములను పర్యవేక్షించి భద్రతపై సమీక్షించారు. సీసీ కెమెరాల పనితీరు, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ, ఇంకా ఏమైనా అదనంగా చేపట్టాల్సిన భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్, సీపీ చర్చించారు. ఈ మేరకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా కాలేజీ చుట్టూరా పర్యవేక్షించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్స్, ఇతర వ్యక్తులు కాలేజీలోకి రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు వారు సూచించారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు భద్రత సిబ్బంది, అధికారులు అలర్ట్ గా ఉండాలని కలెక్టర్ సీపీ పేర్కొన్నారు. రాత్రి వేళల్లో కూడా జాగ్రత్తగా వ్యవహరించా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్, టౌన్ ఏసిపి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

